ఆర్థిక ఇబ్బందులతో దంపతుల ఆత్మహత్య

సిద్దిపేట రూరల్(తొగుట), మార్చి 17, ప్రభాతవార్త :
ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక భార్య భర్తలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా తొగుట మండలం ఎల్లారెడ్డిపేట గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన కెమ్మసారం నాగరాజు(35) ట్రాక్టర్ డ్రైవర్గా పని చేస్తూ భార్య భాగ్యతో పాటు పిల్లలు మీనాక్షి, మహేష్, లక్ష్మీ, శ్రవణ్లను పోషించుకుంటున్నాడని తెలిపారు. చేతి నిండా పనులు లేకపోవడంతో పిల్లలను పోషించడం కష్టంగా మారడంతో సోమవారం మధ్యాహ్నం నాగరాజు భార్య భాగ్య(32) పురుగుల మందు సేవించగా సిద్దిపేట ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. భార్య మరణ వార్త తట్టుకోలేక నాగరాజు సిద్దిపేటలోని సురక్ష ఆసుపత్రి సమీపంలో చెట్టు చాటున పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. భార్య భర్తలు మరణించడంతో గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి. తల్లిదండ్రులు మరణించడంతో అనాథలుగా మారిన పిల్లలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సిద్దిపేట అదనపు జిల్లా కోర్టు పిపిగా సాదుల ఆత్మరాములు

సిద్దిపేట రూరల్, మార్చి 17,ప్రభాతవార్త : సిద్దిపేట అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా సాదుల ఆత్మరాములను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఆర్టి నెంబరు 210ని జారీ చేయడంతో సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందజేశారు. అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమితులైన సాదుల ఆత్మరాములను అయన అభినందించారు. ఈ సందర్భంగా తన నియమాకానికి సహకరించిన జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ్మ, పొన్నం ప్రభాకర్గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, డీసీసీ అధ్యక్షులు తూంకుట నర్సారెడ్డి, దుబ్బాక ఇంచార్జి చెరుకు శ్రీనివాస్రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎం.డి.రఫియుద్దిన్, డీసీసీ లీగల్ సెల్ జీవన్రెడ్డి, న్యాయవాదులు రేణుక, బైరి ప్రవీణ్, సాదుల సాయిప్రతాప్, రాకేష్ పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కారించాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
ప్రజావాణిలో వచ్చే సమస్యలను అధిక ప్రాధాన్యతినిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కార మార్గం చూపాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాలకు ఓర్చి వస్తారని..అధికారులు శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్య ఇవ్వాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో పెట్టకుంట పరిష్కరించాలని నిర్లక్ష్యం చేయొద్దన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, అబ్దుల్ హామీద్, డిఆర్డిఎపిడి జయదేవ్ అర్యా, డిఆర్వో నాగ రాజమ్మ, సివిల్ సప్లై జిల్లా అధికారి తనూజ, వివిధశాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ క్రాంతి వల్లూరు

పటాన్చెరు, మార్చి 17, ప్రభాతవార్త: ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. పటాన్చెరు మండలం ముత్తంగిలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షల కేంద్రాన్ని ఆమె సందర్శించారు. పరీక్షాకేంద్రంలో ఏర్పాటులను, నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు తాగునీటి వసతితో పాటు ఏఎన్ఎంను అందుబాటులో ఉంచి అత్యవసర మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ పాఠశాలల్లోని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ను పరిశీలించారు. నూతన మెనూప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం తయారుచేసిన భోజనాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు , ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్

ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 17 ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈవో ఎల్లయ్యతో కలిసి కలెక్టర్ రాహుల్రాజ్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత అందించాలని, పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు చొరవ చూపాలని పేర్కొన్నారు. ప్రజావాణికి వచ్చి మనకు దరఖాస్తు ఇచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి జవాబుదారీతనంతో పని చేయాలని, సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని, అధికారులు నాణ్యతతో కూడిన పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణిలో అధికంగా రెవెన్యూ, భూ లావాదేవీల సంబంధిత దరఖాస్తులు 19, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానిక సంబంధించి 1, పెన్షన్ల మంజూరు దరఖాస్తులు-1,ఉద్యోగ ఉపాధిపై-2, ఇతర సమస్యలపై-33, మొత్తం దరఖాస్తులు 56 ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని తెలిపారు. వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు కబ్జా

కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బోర్పట్ల గ్రామస్థులు

హత్నూర మార్చి 17, ప్రభాతవార్త : హత్నూర మండలం బోర్పట్ల గ్రామం పరిధిలోని ప్రైవేట్ పరిశ్రమ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతుందని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఫుట్పాత్ నిర్మిస్తుందని అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు గ్రామం పరిధిలోని కంపానికుంట నేరటి కుంటల లోని ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు. ఇకనైనా మీరు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రంలో కోరారు.

కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తున్న బోర్పట్ల గ్రామస్తులు

జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

సంగారెడ్డిజిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి మున్సిపాలిటీ మార్చి 17,ప్రభాతవార్త:
వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 54 మంది వివిధ సమస్యలపై దరఖాస్తులను అధికారులకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కలెక్టర్ అధికారుల నిర్దేశించి మాట్లాడారు. గ్రామ స్థాయిలో చేతిపంపులు, పబ్లిక్ వాటర్ సప్లై సిస్టం, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగు నీటి నాణ్యతను నిరంతరం పరిశీలించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని అధికారులు నిరంతరం పరీక్షలు నిర్వహించాలన్నారు. పంచాయతీరాజ్ అధికారులు, మునిసిపల్ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్

ప్రజావాణిలో దరఖాస్తుల సేకరిస్తున్న జిల్లా కలెక్టర్

అధికారులు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడైనా భూగర్భజలాల అడుగంటి తాగునీటి సమస్య ఏర్పడితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టరేట్ కు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు వేసవి తాపానికి ఇబ్బంది పడకుండా స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కలెక్టరేట్లో అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, డి ఆర్ ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో "ఒకే దేశం.. ఒకే ఎన్నిక" పై వర్క్ షాప్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 17 ప్రభాతవార్త:
మెదక్ పట్టణంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు "ఒకే దేశం.. ఒకే ఎన్నిక"పై జిల్లా కన్వీనర్లు, కో కన్వీనర్లు, మండల కన్వీనర్, కో కన్వీనర్లతో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఒకే దేశం ఒకే ఎన్నిక కార్యక్రమాన్ని ఉద్దేశించి సలహాలు సూచనలు,ఈ కార్యక్రమాన్ని ముందుకు ఏ విధంగా తీసుకువెళ్లలో తెలియజేశారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల)తో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని, లోక్సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృథా ఖర్చులు తగ్గుతాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతోపాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం ఉంటుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ పోలింగ్ శాతం గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందని అన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని, 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తినా అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని, వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని మోడీ ప్రభుత్వం భావించిందన్నారు. ఆ దిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించగా, దీనిపై 2017లో నీతి ఆయోగ్ కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జమిలీ ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు, విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈనివేదికలో లోక్సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని, అలాగే ఈ జమిలీ ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్రకేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీల ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన ఉందన్నారు. కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నాయని,కొన్ని పార్టీలు జమిలీ ఎన్నికలకు మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తూ పనికిమాలిన రాజకీయాలు చేస్తున్నాయన్నారు. జమిలీ ఎన్నికలపై ప్రజల్లో చర్చ జరగాలన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు, వక్త గడ్డం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, ఎంఎల్ఎన్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్లు రాగి రాములు, నారాయణరెడి, వోఎన్వోఈ జిల్లా కో కన్వీనర్లు రంజిత్ రెడ్డి రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సింగూరు జాలాలు వదలకుంటే గేట్లు బద్దలు కొడతాం

-మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

పుల్కల్, మార్చి 17, ప్రభాతవార్త: యాసంగిలో రైతులు సాగు చేసుకుంటున్న వరి పొలాలకు సింగూరు జాలాలు విడుదల చేయకుంటే గేట్లు బద్దలు కొడతామని అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హెచ్చరించారు. మండల ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఉమ్లానాయక్, హన్మా నాయక్, తండాలలో సాగవుతున్న వరి, జొన్న పంటలను సోమవారం బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల జైపాల్రెడ్డితో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగూరు ప్రాజెక్టు ఎడుమ కాలువ ఆధునీకరణ పేరుతో నీటి పారుదల శాఖ అధికారులు ఖరీప్, యాసంగ సీజన్లకు క్రాప్హాలిడేగా ప్రకటించి రైతుల నోట్ల మట్టికొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తమ ఇష్టాను సారంగా ముందస్తు సమాచారం ఇవ్వ కుండా క్రాప్ హాలిడే ప్రకటించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. యాసంగి సీజన్లో గిరిజన రైతులు సాగుచేసుకుంటున్న వరి, జొన్న పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వానికి కనికరం రాకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రాజెక్టులో 22 టీఎంసిలకు పైగా నీరు ఉన్నా క్రాప్ హాలిడే ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైన ప్రభత్వం స్పందించి రైతులకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకువాలని హితువు పలికారు. మాజీ ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల విజయ్కుమార్, నాయకులు ఎర్రోళ్ల పోచయ్య, తెంగె అనంతి, దేవిసింగ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా పంచముఖి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

సదాశివపేట, మార్చి 17, ప్రభాతవార్త:
పట్టణంలోని కృష్ణానగర్ కాలనీలో కొలువున్న పంచముఖి ఆంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని సోమవారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం మహిళా భక్తులు 108 కలశాలతో ఊరేగింపు నిర్వహించగా ఆలయ ఆవరణలో ధ్వజారోహణం చేశారు. భక్తులు గోమాతకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేణుమాధవ దంపతులు విఘ్నేశ్వర పూజలు చేసి గణపతి హోమంలో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు గురుకుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఆంజనేయులు, శేఖర్, జగదీశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ న్యాయవాదిగా శివనూరి శోభన్గౌడ్ నియామకం

సంగారెడ్డి బ్యూరో, మార్చి 17 ప్రభాతవార్త: సెక్రెటరీ లీగల్ సెల్ అథారిటీ, లీగల్ అఫైర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా సీనియర్ సివిల్ కోర్టు, జూనియర్ సివిల్ కోర్టు మెదక్ నందు ప్రభుత్వం తరపున వాదించుటకు శివనూరి శోభన్ గౌడ్ న్యాయవాదిగా నియామకం పత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శివనూరి శోభన్ గౌడ్ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావును మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

ఝరాసంగం, మార్చి 17, ప్రభాతవార్త:
మండల పరిధిలోని కుప్పానగర్లో గ్రామ దేవతా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ఉత్సవ కమిటి బాధ్యులు తెలిపారు. మంగళవారం అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు, సాయంత్రం బోనాల ఊరేగింపు రాత్రికి ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శించనున్నామన్నారు.

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా గుండు లక్ష్మణ్ ఎన్నిక హర్షణీయం

నారాయణఖేడ్, మార్చి 17 ప్రభాతవార్త: పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులుగా గుండు లక్ష్మణ్ ఎన్నిక కావడం హర్షణీయమని పీఆర్టీయూ బాధ్యులు అన్నారు. ఆయన రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంతం నుండి ఒక సామాన్య పీఆర్టీయూ సంఘ కార్యకర్తగా ప్రవేశించి, సంఘమే పరమావధిగా తాను గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సేవకై అంకితమై, ప్రతి ఉపాధ్యాయుని ప్రేమగా పలకరిస్తూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ఉపాధ్యాయులకు ధైర్యంగా అండగా నిలుస్తూ ఎందరికో స్ఫూర్తిని ఇస్తూ మండల కార్యదర్శిగా, అధ్యక్షునిగా, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగానే కాకుండా పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలు అందించి నేడు జరిగిన 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమావేశంలో తనను పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందన్నారు. నారాయణఖేడ్ డివిజన్, సంగారెడ్డి జిల్లా పీఆర్టీయూ కార్యకర్తల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

డంపింగ్యార్డ్ ఏర్పాటును ప్రభుత్వం రద్దు చేయాలి

డంపింగ్ యార్డ్ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తిన ఎమ్మెల్యే సునీతా రెడ్డి

నర్సాపూర్, మార్చి 17. ప్రభాతవార్త :
సంగారెడ్డిజిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి, ప్యారా నగర్ శివారు నర్సాపూర్ అటవీ ప్రాంతంలో నిర్మాణం చేస్తున్న డంపు యార్డుపై ఎమ్మెల్యే సునీతారెడ్డి సోమవారం అసెంబ్లీ సమావేశంలో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి అసెంబ్లీలో మాట్లాడుతూ డంపింగ్యార్డ్ ఏర్పాటుపై రైతులు ఇప్పటికే కోర్టును ఆశ్రయించగా కోర్టు స్టే ఇచ్చిన ఈ డంపింగ్ యార్డ్ పనులు రాత్రికి రాత్రి కొనసాగుతున్నాయన్నారు. డంపింగ్ యార్డ్ కోసం కొత్తపల్లి, నల్లవల్లి గ్రామాల మధ్యగల 152 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని చెప్తున్నా అది ప్రభుత్వ భూమి కాదని ఆ భూమి అటవీ శాఖకు చెందిన భూమని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూమి లేదని ఈ భూమిని సర్వే చేయించాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి కోరారు. డంపింగ్ యార్డ్ నిర్మాణంతో నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతుందని, అదేవిధంగా నర్సాపూర్ రాయరావు చెరువులో ఎత్తు భాగంలో ఉన్న ఈ డంపింగ్ యార్డ్ వ్యర్థ జలాలు రాయరావు చెరువులోకి చేరి చెరువు మొత్తం కలుషితమవుతుందని అన్నారు. చెరువు కింద సుమారు వందల ఎకరాల్లో పచ్చని పంటలు పండుతాయని అన్నారు. ఎత్తు ప్రదేశంలోఉన్న ఈ డంపుయార్డు నిర్మాణంతో వ్యర్థ జాలాలన్ని రాయరావు చెరువు నీళ్లు కలుషితం కావడంతో పచ్చని పంట పొలాలన్నీ కలుషతమై పోతుందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఈ డంపు యార్డ్ తో నర్సాపూర్ ప్రాంతంలోని చెరువు కుంటలు కలుషితమై ప్రజలకు ఎంతో నష్టాన్ని కలిగిస్తున్న ఈ డంప్ యార్డ్ నిర్మాణాన్ని రద్దుచేసి వెంటనే నిలిపివేయాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి డిమాండ్ చేశారు.ఈ డంపుయార్డు కు వ్యతిరేకంగా ప్రజలు, నాయకులు 27 రోజులుగా రిలే నిరహార దీక్షలు చేస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ఈ డంపుయార్డు రద్దు చేయాలన్నా విషయాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాదారావు ద్వార ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి కోరారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

కలెక్టరేట్ ఎదుట ఏటిగడ్డ లింగంపల్లి వాసుల ధర్నా

మంజీరా నదిని మూసినదిగా మార్చవద్దు

-మంజీరా జలాలపై శాసన సభలో చర్చించాలి

చౌటకూరు, మార్చి 17, ప్రభాతవార్త: నక్కవాగు కలుషిత నీరు మంజీరా నదిలో కలవకుండా చర్యలు తీసుకోవాలని, మంజీరా నదిని మూసినదిగా మరో మార్చవద్దగా మార్చవద్దని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని ఏటిగడ్డ లింగంపల్లి గ్రామస్థులు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ కలుషితమైన నీటిని జిల్లా కలెక్టర్కు చూపించినట్లు, స్పందించిన కలెక్టర్ మంజీరా నదిని పరిశీలించాలని పిసిబి అధికారులకు ఆదేశించారన్నారు. మంజీరా నదిలో శాసన సభలో చర్చించాలని డిమాండ్ చేశారు. నక్కవాగు నుంచి కలుషిత నీటిని మంజీరాలోకి విడుదల చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మంజీరా నదిపై నిర్మించిన చెక్ డ్యాంలతో కిందకు నీరు పారకుండా నిలువ ఉండటంతో గ్రమంలోకి కంపు వాసన వెదజల్లుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భగర్భ జలాలు సైతం కలుషితం అవుతున్నాయని మండిపడ్డారు. నక్కవాగు నుంచి నీరు మంజీరాలో కలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంజీరా నదిలో పెరిగిపోయిన గుర్రపు డెక్కలు, పిచ్చి మొక్కలను తొలగించాలి సూచించారు. కార్యక్రమంలో ఏటిగడ్డ లింగంపల్లి గ్రామస్థులు శ్రీహరి, రమేష్ మల్లేష్, శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ గ్యారంటీలు, సిఎంఆర్ లక్ష్యాలు పూర్తి చేయడంలో రైస్మిల్లర్లు, బ్యాంకర్లు వేగం పెంచాలి

-అదనపు కలెక్టర్ నగేష్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నగేష్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 17 ప్రభాతవార్త: బ్యాంక్ గ్యారంటీలు, స

హత్నూరలో మూడవరోజుకు చెరిన ఎంఆర్‌పిఎస్ దిక్షలు

హత్నూర మార్చి 17, ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణపై చట్టబద్ధత చేసిన తరువాతనే గ్రూప్1 గ్రూప్2 గ్రూప్3 గ్రూప్4 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. హత్నూర తాసిల్దార్ కార్యాలయం ముందు మండల ఎంఆర్పిఎస్ నాయకులు దీక్షలో పాల్గొన్నారు ముఖ్య అతిథిగా ఎంఎస్పి జిల్లా కార్యదర్శి గందగల్ల ప్రసాద్ మాదిగ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ బక్కొళ్ల నర్సింలు మాదిగ ఎర్రోళ్ల రాజు మాదిగ ఉషనగాళ్ల ఎల్లేష్ మాదిగ దేవుళ్లపల్లి నల్లేష్ నల్లోళ్ళ అనిల్ కుమార్ కోణంపేట సురేష్ మాదిగ పాల్గొన్నారు.

వట్‌పల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

వట్‌పల్లి, మార్చి 17, ప్రభాతవార్త: మండల కేంద్రంలో బీటీరోడ్డు నుండి వెంకటఖాజా చిష్తి దర్గ వరకు సోమవారం రోజు సీసీ రోడ్డు ప్రారంభించిన ప్రతాప్ రమేష్ జోషి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి దామోదార్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో 15 లక్షల రూపాయలు సీసీ రోడ్డు పనులు చేస్తున్నామాని అన్నారు. వట్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్డు పనులు మంత్రి అదేశానుసారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హసేన్ దాస్ చిష్తి (ముకుందరావు చిస్తి), కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిపి విఠల్, గ్రామ అధ్యక్షులు దిగంబర్‌రావు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కుతుబ్ మియ, సంగరెడ్డి, హబిబోద్దిన్, పెద్దన్న, గోపాల్ రెడ్డి, అశోక్ గౌడ్, నర్సింహగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, వెంకట్‌రావు, గోపాల్ గౌడ్, భూమయ్య చిష్తి, గంగరామ్, ఇస్మయిల్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇబ్రహింపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మునిపల్లి, మార్చి 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని పైలెట్ గ్రామమైన ఇబ్రహింపూర్‌లో సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, సిసి రోడ్డు వేసేందుకు, మంచినీటి బోర్ వెల్ తదితర పనులకు మార్కెట్ కమిటి చైర్మన్ సుధాకర్‌రెడ్డిలు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఎంపిడిఓ హరినందన్‌రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపిపి అధ్యక్షులు రాంరెడ్డి, నాయకులు బాబూపాటిల్, వెంకట లక్ష్మారెడ్డి, సంగమేశ్వర్, అశోక్, షేక్ అలీ,పాండు, వీరన్న, ప్రేమ్‌కుమార్, ఎల్ కుమార్, ఎల్ సామిల్, సుధాకర్, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రంగనాయక అంబికా నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభం

కొల్చారం, మార్చి 17 ప్రభాతవార్త: నూతనంగా ఏర్పాటు చేసిన రంగ నాయక అంబికా మినీ ఫంక్షన్‌హాల్ దినదినాభివృద్ధి చెందాలని, అలాగే శుభకార్యాలు చేసుకొనే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం రంగంపేట గ్రామంలో ప్రొఫైటర్స్ బండి సుజాత రమేష్, కొమ్ముల రవీందర్ గౌడ్‌లు నూతనంగా రంగనాయక అంబికా మినీ ఫంక్షన్ హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజలో పాల్గొన్నారు. అనంతరం రాజిరెడ్డి, ఆంజనేయులుగౌడ్, మల్లేశం గౌడ్‌లను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోవర్ధన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మారెల్లి అనిల్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, సంగాయిపేట మాజీ సర్పంచ్ బద్యా నాయక్, శ్రీశైలం, నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్, రమేష్, బీసీ సెల్ నాయకులు వెంకట్ గౌడ్, కొమ్ముల రవీందర్ గౌడ్, బండి సుజాత రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వురడి విజయ్, గాండ్ల కృష్ణ,గోవర్ధన్ రెడ్డి, జంగిటి పాల్గొన్నారు.

తొలి దళిత సాహిత్య ఉద్యమ కవి దున్న ఇద్దాసు

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: సాహిత్యం,సంస్కృతిని, సామాజిక సమైక్యత కోసం కృషి చేసిన మహనీయులలో అగ్రగణ్యుడు దున్న ఇద్దాసు అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్స్‌లర్ పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. సోమవారం ఎందరో మహానుభావులు మధురస్మృతులలో భాగంగా తొలి దళిత కవి, తెలంగాణ వేమన దున్న ఇద్దాసు సంస్మరణ సభ సోమవారం త్యాగరాయగానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా విఎస్. జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ ఆచార్య బిరుదురాజు రామరాజు వంటి పరిశోధకులు ఇద్దాసును మాదిగ మహాయోగిగా కీర్తించారని, సుంకిరెడ్డి నారాయణరెడ్డి వంటి చరిత్రకారులు, సాహిత్య చరిత్ర రచయితలు ఇద్దాసును తొలి దళిత కవిగా గుర్తించారని అన్నారు. అచల యోగిగా, సంకీర్తనాకారుడి గా, తత్వ కవిగా, ప్రసిద్ధుడైన దున్న ఇద్దాసు అట్టడుగు కులాల్లో చైతన్యానికి బాటలు వేసిన మహనీయుడు అని కీర్తించారు. కార్యక్రమంలో కళాపోషకులు వడ్లకొండ వెంకట్ రావు, నటులు జంగయ్య గౌడ్, గాన సభ కమిటీ సభ్యుడు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించేందుకు ప్రత్యేక చర్యలు

-గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ. పావనీ వినయకుమార్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఐ మాక్స్ లైట్ ను కార్పొరేటర్ ప్రారంభించారు. డివిజన్‌లో వీధిదీపాల వెలగని పరిస్థితిపై స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ సంబంధిత అధికారుల సమన్వయంతో సుమారు 50 కి పైగా నూతన స్ట్రీట్ లైట్స్ ను సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయించారు. ముందుగా సమస్య తీవ్రంగా వున్నచోట స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుతో పాటు మరికొన్ని చోట్ల డార్క్ స్పాట్స్ ను గుర్తించి వెంటనే లైట్ లు ఏర్పాటు చేయిస్తున్నమని కార్పొరేటర్ తెలిపారు. స్ట్రీట్ లైట్స్ తోపాటు అవసరమున్న చోట ఐ మాక్స్ లైట్ లను సైతం ఏర్పాటు చేయిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, బీజేపీ నేతలు,ఆకుల సురేందర్,జ్ఞానేశ్వర్, అరుణ్ కుమార్,ప్రశాంత్ మరియు స్ట్రీట్ లైట్స్ సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్ అశోక్ కుమార్,సిబ్బంది బాలు నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో కన్జుమర్ రైట్స్ ఆర్గనైజేషన్

తార్నాక, మార్చి 17 ప్రభాతవార్త : సామాజిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ప్రముఖ సంఘసేవకులు, టెంపుల్ కమిటీ ప్రతినిధి వంజరి ముత్తయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కన్జుమర్ రైట్స్ ఆర్గనైజేషన్ గ్రేటర్ కార్యదర్శి మధుబాబు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రతి సంవత్సరం మాదిరిగానే తార్నాక డివిజన్‌లో రద్దీగా ఉండే కూడళ్లలో సోమవారం చలివేంద్రాన్ని మధుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో బాటాసారులు మంచినీరు లేకపోవడంతో ఎంతో ఇబ్బందులకు గురౌతుంటారని వారిని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీరాం శివకుమార్, టీఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ స్వామి, కృష్ణమూర్తి, శంకర్, యుగెందర్, జంపాల సత్య, కుమార్, వినోధ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విఎన్ఆర్ విజేఐఈటీలో సిన్టిలేషన్ 25 ప్రారంభం..

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త

ప్రగతినగర్లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో సిన్టిలేషన్జ్ 25 పేరిట రెండు రోజుల పాటు జరగనున్న వార్షిక సాంకృతి కోత్సవం సోమవారం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ తెలుగు చలనచిత్ర నిర్మాత సాహు గారపాటి, గౌరవ అతిథిగా తెలుగు చలనచిత్ర నృత్యదర్శకురాలు ఆనీ మాస్టర్ పాల్గొన్నారు. భగవంత్ కేసరి, లైలా, మజిలీ వంటి తెలుగు చలనచి త్రాల నిర్మాత, కళాశాల పూర్వవిద్యార్థి కూడా అయిన ముఖ్య అతిథి సాహు గారపాటి మాట్లాడుతూ కళాశాలలో ఈ సన్నాహాలు చూస్తుంటే సుమారు పాతికేళ్ళ క్రితం ఇదే కళాశాలలో తాము విద్యార్థులుగా నిర్వహించిన ఫెస్ట్ గుర్తుకువస్తుందని అన్నారు. అప్పటి అధ్యాపకులు కొంత మంది ఇప్పటికీ ఉండి అన్నీ నిర్వాహణ కార్యక్రమాలు చూసుకుంటూంటే ఆశ్చర్యము, ఆనందము కలుగుతున్నాయన్నారు. గౌరవ అతిథి ఆనీ మాస్టర్ మాట్లాడుతూ తన నేపథ్యం హైదరాబాద్లోనే మొదలైందని, 450కి పైగా పాటలకు నృత్యాలు సమకూర్చానని, ప్రయత్నమైనా చేయకుంటే గెలుపు దరి చేరదని చెబుతూ పాఠ్యేతర రంగాల్లో ఆసక్తి ఉన్నవారు ఓటమికి భయపడకుండా కృషి చేయాలని సలహా ఇచ్చారు. ప్రధానాధ్యాపకులు ఆచార్య డా.సి.డి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసానికై కృషి చేయాలని, తమకు మక్కువ ఉన్న రంగాన్ని లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. సంచాలకులు ఆచార్య డా. చెన్నకేశవరావు ప్రసంగిస్తూ విద్యార్థి దశలో విద్యతో పాటు పాఠ్యేతరాంశాలు కూడా ఎంతో ముఖ్యమైనవని, ఆయా రంగాల్లో ఆసక్తిని పెంపొందించుకోవడంలో కళాశాలలోని సాంస్కృతిక కూటములు ఎంతో సహాయపడుతున్నాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల పరిచయాలు పెంచుకోవడానికి ఉపయోగపడతాయి అన్నారు. విద్యార్థి పురోగతి డీన్ ఆచార్య డా. వై. పద్మశాయి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వివిధ సాంస్కృతిక కూటములు, వాటిలో విద్యార్థుల పాత్రను వివరించారు. సిన్టిలేషన్జ్ 25 పేరిట సాంస్కృతికోత్సవాన్ని నిర్వహించడానికి సహాయపడుతున్న అధ్యాపక, విద్యార్థుల సమన్వయకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విద్యార్థి కూటములు నిర్వహించిన కార్యక్రమాలు, పాల్గొన్న పోటీల వివరాలతో వార్షిక నివేదికను విద్యార్థి పురోగతి డీన్ సభకు సమర్పించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో కళాశాలలోని "నృత్య తరంగ్" విద్యార్థి కూటమి సభ్యులు శాస్త్రీయ నృత్యప్రదర్శనతో ఆహూతులకు స్వాగతం పలికారు. ఈ సాంకృతికోత్సవంలో భాగంగా సంగీతం, నృత్యం, సాహిత్యం, భాష, ఫిల్మ్మేకింగ్ వంటి వివిధ కళారీతులలో ఆయా విద్యార్థి కూటములు పోటీలను నిర్వహించాయి.

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

-సీపిఐ నాయకులు ఈటి నర్సింహ్మ

తార్నాక, మార్చి 17 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత,నిధులు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు ఈటీ. నర్సింహా డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో చివరి రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు వారు అతిధిగా హాజరయ్యారు.ఐదవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ... మన దేశంలో క్రీడల్లో రాజకీయ జోక్యం, వివక్షత వంటి కారణాల వలన క్రీడలకు అన్యాయం జరుగుతుందన్నారు. క్రీడలను స్వతంత్రంగా నడిపించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ స్థాపన ద్వారా క్రీడలకు, క్రీడాకారులకు మరింత ప్రాధాన్యత ద్వారా ఒలింపిక్స్ లో పతకాల సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.భగత్ సింగ్ పేరిట క్రికెట్ నిర్వహించిన ఏఐవైఎఫ్ బృందాన్ని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి, సక్రిభాయి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యారా నరేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్య ప్రసాద్ ,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్ ,హేమంత్, బాలు, విజయ్,మహేష్ పాల్గొన్నారు.ఏఐవైఎఫ్ హైదరా బాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ఖైరతాబాద్ కు చెంది న ఏవి కళాశాల జట్టు విజేత కాగా, ఈసీఐఎల్ కు చెందిన వసుంధర జట్టు రన్నరప్‌గా ఉన్నారు. విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

ఏఐవైఎఫ్ ముగింపు క్రీడా పోటీలకు హాజరైన ఎమ్మెల్సీ బల్మూరీ వెంకట్.... సీపీఐ నాయకులు ఈటి నర్సింహ్మ

అసెంబ్లీలో వర్గీకరణ బిల్లుతో మాలలకు బ్లాక్ డే : వడ్డమూరి

సైఫాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమోదించిన రోజు దళితులకు, ప్రదానం మాల సామాజిక వర్గానికి చీకటి రోజు (బ్లాక్ డే) అని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ముఖ్యమైన నాయకులు అత్యవసరంగా సమావేశమై నిరసన వ్యక్తం చేశారు. దళిత కులాలకు సంబంధించిన వర్గీకరణ అంశంపై విస్తృతంగా చర్చించకుండా అసెంబ్లీ అమోదించడంతో రాజ్యాంగం ఖూనీ అయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలోని అన్ని దోపిడీ కుల పార్టీలు దళితులను అణిచివేయడం కోసం ఐక్యమైయ్యారని ఆరోపించారు. తప్పులు తడకగా ఉన్న షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదికను కనీసం చర్చించకుండా రేవంత్‌రెడి ప్రభుత్వం బిల్లును అమోదించి మేజార్టి దళిత కులాలకు తీవ్రంగా అన్యాయం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. వర్గీకరణ బిల్లును అమోదించడం వెనుక రాజకీయ, సామాజిక కుట్ర ఉందని ఆరోపించారు. మాలల భవిష్యత్తును దెబ్బతీ యడానికి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ద్రోహానికి ఆ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న రాజ్యాంగ వ్యతిరేక చట్టాలపై హైకోర్టు, సుప్రీం కోర్టులలో సవాల్ చేస్తామని వడ్లమూరి హెచ్చరించారు.ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు వి.ఎల్. రాజు, పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

మానసిక ఆరోగ్యంలో పౌష్టికాహారానిదే కీలకపాత్ర

-వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్

అత్తాపూర్ మార్చి17,ప్రభాతవార్త : మనిషి శారీరక, మానసిక ఆరోగ్యంలో పౌష్టికాహారానిదే కీలకపాత్ర అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి .ఈ .సి హెచ్ విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. నేడు అధిక పురుగుమందుల వినియోగం వల్ల కూరగాయలు కూడా కలుషితం అవుతున్నాయని అన్నారు. తద్వారా అనేక దుష్పలితాలు సంభవిస్తున్నాయన్నారు. అందుకే ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇన్ కమ్యూనిటీ సైన్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసర్చ్ సెంటర్ 21 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మానసిక మరియు పోషకాహార నాణ్యతలు, వ్యక్తి వికాసం పై ఉండే ప్రభావం అన్న అంశంపై నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు. మారుతున్న పరిస్థితుల వల్ల నేడు ప్రతి ఇంటిలోనూ మానసిక సమస్యలు వస్తున్నాయని రిజిస్ట్రార్ అన్నారు. అలాగే ఉబకాయం వంటి సమస్యలు సర్వసాధారణం అయ్యాయన్నారు. ఈ తరుణంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు చాలా ఉపయోగం అని విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని వ్యవసాయదారుల్లో సుమారు 68 శాతం సన్న, చిన్నకారు రైతులేనని ఈ కార్యక్రమం గెస్ట్ ఆఫ్ హానర్, పిజేటీఎయూ ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ టి. శశికళ అన్నారు. ఆ కుటుంబాల్లోనే పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉంటుందని ఆమె వివరించారు. అటువంటి వారికి కౌన్సెలింగ్ చాలా అవసరం అని శశికళ అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ముగించుకున్న వారందరికీ రిజిస్ట్రార్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పిజేటీఎయూ కమ్యూనిటీ సైన్స్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి, క్యాప్ట్ సంచాలకులు డాక్టర్ టి. సుప్రజ, కోర్సు నిర్వహణ బాధ్యులు డాక్టర్ పి. శ్రీదేవి, డాక్టర్ పి. జానకి శ్రీనాథ్ , డాక్టర్ జి. స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.



రాజభూపాల్ గౌడ్‌ను వరించిన జిల్లా బిజెపి అధ్యక్ష పదవి

-సంఘ సిద్ధాంతాలు,పట్టుదలయే మెట్లుగా చేసుకొని అంచలంచలుగా ఎదిగిన రాజు భూపాల్ గౌడ్

శంషాబాద్ మార్చ్ 17, ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొన్నది. అనేకమంది అతిరథ మహారాజులు ప్రయత్నం చేసినప్పటికీ దానిని పంతంగి రాజభూపాల్ గౌడ్ దక్కించుకున్నారు. రాష్ట్రీయ స్వయంసేవ ఒక సాంగ్తో విడదీయరాని అనుబంధం ఉన్న రాజగోపాల్ బాల్యదశ నుండి అందులో కొనసాగుతున్నారు. పాలమాకుల గ్రామపంచాయతీ బిజెపి అధ్యక్షుడిగా సభ్యుడుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచలుగా ఎదుగుతూ 2009లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. రాజగోపాల్ గౌడ్ తో పాటు ఆయన తల్లి. భార్య సుష్మా గౌడ్ గ్రామ సర్పంచులు గా కొనసాగారు. ఆయన శంషాబాద్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఐదు సంవత్సరాలు సేవలు అందించారు. ఇటీవల కాలంలో బిజెపి అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో పార్టీ అధిష్టానం రాజగోపాల్ గౌడ్ కు బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

నర్సాపూర్, మార్చి 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు.ఈ మేరకు అంబెద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా సీఐ జాన్‌రెడ్డి ,ఎస్ఐ లింగం, ఎంపీడీవో మధులత లు ఎల్లాపూర్ గ్రామాన్ని సందర్శించి అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో అంబెద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను త్వరలో పట్టుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ సంఘటనను తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు ఆల్ ఇండియా సమత సైనికులు రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, బీఎస్పీ నాయకులు శాంతా కుమార్, జనార్దన్‌గౌడ్, సాగర రవిగౌడ్, నరసింహులు, పవన్ కుమార్, సత్యంలు ఎల్లాపూర్ గ్రామాన్ని సందర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుల పై క్రిమినల్ కేసు పెట్టాలని అన్నారు. భారత రాజ్యాంగ కర్త, బారత రత్న డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. దుండగుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సత్తారం ప్రవీణ్, ఉపాధ్యక్షులు నర్సింలు, దుర్గయ్య స్వామి, దుర్గ, శ్రీశైలం, శేఖర్, సుధాకర్, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేష్, నర్సింలు, మల్లేశం, ప్రకాష్, శ్రీశైలం, ప్రభాకర్, సురేష్, యాదగిరి, యాదయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పాలిటెక్నిక్ విద్యార్థినిలు

సంగారెడ్డి మున్సిపాలి మార్చ్ 17 ప్రభాతవార్త : సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులుకేటాయించి నందుకు విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ని క సి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ను, సంగారెడ్డి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి .పి. జానకి దేవి, ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి అభినందనలు తెలిపారు.సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో సిసి రోడ్డు నిర్మాణం, తాగునీటి సౌకర్యానికి ఆర్వో ప్లాంట్ నిర్వహణ, అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు విద్యార్థులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరమైన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి, ఈఈ, ఈ సెక్షన్ వి. ఇందిరా ప్రియదర్శిని. జనరల్ సె

నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

పోతారం రోడ్డు పనులు ప్రారంభించాలి

సిపిఎం నాయకులు

బెజ్జంకి, మార్చి 17, ప్రభాతవార్త : మండల కేంద్రం నుంచి రాజీవ్ రహదారికి అనుసంధానంగా ఉన్న పోతారం రోడ్డు పనులను పునః ప్రారంభించాలని సిపిఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని పోతారం రోడ్డును పరిశీలించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ రహదారికి అనుసంధానంగా పోతారం రోడ్డు ఉండడంతో రాత్రి పగలు తేడా లేకుండా వందల వాహనాలు ప్రయాణిస్తున్నాయని రోడ్డు పూర్తిగా గుంతల మయంగా తయారై ప్రమాదాలకు నిలయంగా మారిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి చేతులు దులుపుకున్నారని ప్రస్తుత ప్రభుత్వం నూతన రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు. అలాగే మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామానికి వెళ్లే మార్గం పూర్తిగా గుంతలతో ఇబ్బందిగా మారిందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని గుంతల మయంగా మారిన రోడ్లను బాగు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సంఘ ఎల్లయ్య, బొమ్మిడి సాయికృష్ణ, బోనగిరి లింగం, రఫీ పాల్గొన్నారు.

సిద్దిపేట అభివృద్ధే సర్కారు లక్ష్యం : హరికృష్ణ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, మార్చి 17,ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్నగుండవెల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.15 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. అలాగే రాఘవపూర్‌లో ఎన్ఆర్జీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించ తలపెట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధియే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు ముందుకు సాగుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుర్రం అంజిరెడ్డి, రాములు, ముద్దం లక్ష్మీ, పద్మారెడ్డి, రాములు, మహిపాల్‌రెడ్డి, బండి శివ, రమేష్, జనార్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మాధవరెడ్డి, ఎల్లారెడ్డి, నరసింహ్మారెడ్డి,రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలాగౌడ్, వెంకటర్‌రెడ్డి,రాజు, సురేష్, కుమార్,రామ్‌రెడ్డి, శ్రీనివాస్, నితిన్‌రెడ్డి, శేఖర్, కిషన్,బాల్‌రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

నాచగిరి క్షేత్రంలో హుండీ లెక్కింపు

-88 రోజులకు రూ.15.42 లక్షల ఆదాయం

నాచగిరి క్షేత్రంలో హుండీ లెక్కిస్తున్న దృశ్యం

వర్గల్, మార్చి 17 (ప్రభాతవార్త): మండల పరిధిలోని నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో సోమవారం ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టర్ పి. విజయలక్ష్మి పర్యవేక్షణలో హుండీ లెక్కింపును నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.విశ్వనాథశర్మ తెలిపారు. 88 రోజులకు గానూ రూ.15 లక్షల 42వేల 922 రూపాయల ఆదాయం సమకూరిందని, ఇట్టి రూపాయలను టిజిబ్యాంక్ నాచారంగుట్టలో జమచేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భ్రమరాంబికా సేవా సమితి హైద్రాబాద్ మరియు శివకేశవ స్వచ్ఛంద సంస్థ సభ్యులతో పాటు ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్, పాండు, అర్చకులు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

సద్దిమూట శతక పుస్తకావిష్కరణ

కవి ఎం.డి. సయ్యద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

కొమురవెల్లి, మార్చి 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఐనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎం.డి.సయ్యద్ ఎస్ఎ తెలుగుగారి కలంచే జాలువారిన సద్దిమూట శతక పుస్తకావిష్కరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు మరికంటి భవానిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వేలేటీ రోజాశర్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ ఈ సద్దిమూట శతకం విద్యార్థులకు సమాజానికి బుద్ధి బాటలు వేయడంలో తోడ్పడుతుందన్నారు. వ్యవసాయ కమిషన్ సభ్యులు మరికంటి భవానిరెడ్డి మాట్లాడుతూ ఎంతో విలువైన పద్యాలు ఈ శతకంలో ఉన్నాయని నిజజీవితంలో సమస్యలను కథా వస్తువులుగా తీసుకోవడం అభినందనీయమన్నారు. పాఠశాలకు కంప్యూటర్ సామాగ్రిని అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వేలేటీ రోజాశర్మ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీరాముల లక్ష్మీ, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మెరుగు కృష్ణ, రంగనాయకసాగర్ రచయితల సంఘం అధ్యక్షులు పిన్నింటి మహేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, మాజీ ఎంపిపి వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గొల్లపల్లి రఘురామశర్మ, ముత్యాల యాదగిరి, ఉపాధ్యాయులు గెల్లు దశరథం, హెచ్ఎం సయ్యద్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందించిన నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి

చేర్యాల,మార్చి 17,ప్రభాతవార్త : చేర్యాల పట్టణానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు గుస్క కృష్ణ తల్లి నర్సవ్వ ఇటివల ప్రమాదవశాత్తు కిందపడటంతో గాయాలయి నడవలేని స్థితిలో ఉన్న ఆమెను చేర్యాలలోని వారి నివాసంలో మాజీ మంత్రి నిమ్మ రాజిరెడ్డి తనయుడు నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి వైద్య ఖర్చుల కోసం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు.శ్రీనివాస్‌రెడ్డి సతీమణి అనిత,కుమారుడు నిఖిల్‌రెడ్డి ఉన్నారు.

బిజెపితోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్

జగదేవ్‌పూర్, మార్చి 17 (ప్రభాతవార్త): దేశంలోని, రాష్ట్రంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజల అభివృద్ధి కేవలం బిజెపి పార్టీతోనే సాధ్యపడుతుందని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్ అన్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని కొండపోచమ్మ వద్ద ఓ ప్రైవేట్ హాల్‌లో గొల్ల కురుమల ఆధ్వర్యంలో సోమవారం ఇటీవల నూతనంగా నియమితులైన బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్‌ముదిరాజ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న పలు పార్టీలు కుటుంబ పెత్తనంతో నడుస్తున్నాయని, అది కేవలం కొన్ని వర్గాల చేతిలోనే అధికారం ఉంటుందని, బిజెపిలో అలాంటి వాటికి తావులేకుండా బడుగు, బలహీనవర్గాల ప్రజలకు రాజకీయంగా,ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందన్నారు. నరేంద్రమోడి నాయకత్వంలో బిసి సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలోని దాదాసు 50 శాతంకు పైగా బడుగు బలహీన వర్గాల నాయకులకే జిల్లా పార్టీ పదవులు దక్కాయని అన్నారు. బూత్ స్థాయి కార్యకర్తల నుంచి మంత్రి స్థాయి వరకు ఎదిగే అవకాశం కేవలం బిజెపి పార్టీలోనే సాధ్యపడుతుందని, ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. బిజెపి పార్టీ మతతత్వ పార్టీ అని ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తున్నాయని, బిజెపి పార్టీలో అన్ని మతాల, వర్గాల ప్రజలకు సముచిత న్యాయం కల్పిస్తుందన్నారు. బిజెపి జాతీయ భావనను పెంపొందించే పార్టీయే తప్ప మతతత్వ పార్టీ కాదని అన్నారు. జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలను, కార్యకర్తలను కలుపుకొని పోయి గ్రామ గ్రామాన బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దాసరి ఐలయ్యయాదవ్, కుకునూర్‌పల్లి మండల అధ్యక్షుడు అనుముల సంపత్‌రెడ్డి, ములుగు మండల అధ్యక్షుడు శ్రీను, జగదేవ్‌పూర్ మండల ప్రధాన కార్యదర్శి మేడ అజిత్‌రెడ్డి, బింగి భాస్కర్, బిజెపి నాయకులు జంబుల దేశాయ్‌రెడ్డి, మండల కార్యదర్శి బత్తుల వెంకటేష్,మండల సోషల్ మీడియా కన్వీనర్ వట్టెల శ్రీకాంత్, వివిధగ్రామాల గొల్ల కురుమ కార్యకర్తలు మహిపాల్, బండారు మల్లేశం, నర్సింలు, కొండల్, బింగి శేఖర్, అనిల్, సత్యనారాయణ, భాను, వెంకటేశం, యాదగిరి పాల్గొన్నారు.

బైరి శంకర్‌ను సన్మానిస్తున్న గొల్ల కురుమ నాయకులు

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న మంబాపూర్ గ్రామస్థులు

41వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

గుమ్మడిదల, మార్చి 17 ప్రభాతవార్త: మండలంలోని నల్లవల్లి ప్యారా నగర్‌లో ఏర్పాటు చేస్తున్న మున్సిపల్ ఘన వ్యర్థాల (ఎంఎస్‌డబ్ల్యూ) శుద్ధి, వ్యర్థాలనువేసే డంపింగ్‌యార్డును తొలగించాలని కొద్దిరోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష సోమవారం నాటికి 41వ రోజుకు చేరింది. మండలం జేఏసీ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు మంబాపూర్ గ్రామస్థులు మద్దతు తెలిపారు. తమ ప్రాంతాన్ని కాపాడుకోవడం కోసం ఒకరోజు దీక్షలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కుమార్‌గౌడ్, మూడు చింతల నరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, ఆంజనేయులు యాదవ్, ప్రశాంత్ రెడ్డి, మాంబపూర్ గ్రామస్థులు బాజా భాస్కర్‌గౌడ్, కొత్తపల్లి మల్లేష్‌గౌడ్, కాంజర్ల శ్రీనివాస్, మలేపల్లి ప్రకాష్, దయానంద్, చాకలి ప్రకాష్, కొత్తకొండా భాస్కర్, నిరుడి శ్రీనివాస్, యట నర్సింలు, కొత్తపేట గోపాల్, రొయపల్లి నర్సింలు, మద్దూరి ప్రవీణ్, తలారి దయానంద్, కొండని ఆగేశ్, నీరుడి వీరయ్య, మద్దూరి భాస్కర్, తలారి పవన్, పోచంపల్లి, భాస్కర్, మాంబాపూర్ గ్రామ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్ఆర్‌ను తనిఖీ చేసిన అధికారులు

ఎంఎన్ఆర్ ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న అధికారులు

సంగారెడ్డి టౌన్, మార్చి 17, ప్రభాతవార్త: పట్టణ శివారులోని ఫసలావది లోని ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల, ఆసుపత్రులను సోమవారం ఎస్టాబ్లిష్ మెంట్ ఆక్ట్ స్టే టాస్క్‌ఫోర్స్ కమిటి బాధ్యులు తనిఖీ చేశారు. రోగులకు అంద చేస్తున్న సేవలను, రోగుల నుంచి వసూలు చేస్తున్న ధరలను పరిశీలించారు. ఆసుపత్రిలోని పరికరాలను, వాటి పనితీరులు అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్: డైరెక్టర్ డాక్టర్ పద్మ, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ గాయత్రి దేవి, పిఓఎంహెచ్ డాక్టర్ నాగ నిర్మల, సునీల్, వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

గీతం పరిశోధక విద్యార్థి శ్రీనివాస్‌కు డాక్టరేట్

పటాన్‌చెరు,మార్చి 17,ప్రభాతవార్త: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని గణిత విభాగం పరిశోధక విద్యార్థి ఎన్.శ్రీనివాస్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. ´బీజ గణిత విధానంలో వైబ్రేషనల్ హామిల్టోనియన్ ఉపయోగించి పాలిటామిక్ అణువుల వైబ్రేషనల్ ఫ్రీక్వెన్సీలను అధ్యయనం చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ స్కూల్, గణిత శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.విజయశేఖర్ సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శ్రీనివాస్ సైద్ధాంతిక భౌతిక శాస్త్రం, అనువర్తిత గణితం, మాలిక్యులర్ స్పెక్ట్రోస్కోపీని అనుసంధానించే ఒక వినూత్న అధ్యయనాన్ని నిర్వహించారు. ఆయన పరిశోధన వైబ్రేషనల్ హామిల్టోనియన్ లను మోడల్ చేయడానికి సమరూపఅడాప్టెడ్ వన్‌డైమన్షనల్ లై బీజగణిత చట్రాన్ని ఉపయోగిస్తుంది. డైక్లోరిన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, ఆక్సిజన్ డైఫ్లోరైడ్, సిలేన్, నాఫ్తలీన్ వంటి పాలిటామిక్ అణువులలో ప్రాథమిక, అధిక ఓవర్ టోన్ పౌన:పున్యాల ఖచ్చితమైన గణనలను అనుమతిస్తుంది. అంతేకాక, పర్యావరణ పర్యవేక్షణ, వాతావరణ రసాయన శాస్త్రం, పదార్థ శాస్త్రం, ఔషధాలలో విస్తృత ప్రభావాన్ని చూపుతుంది. పరమాణు కంపనాల అవగాహనను అభివృద్ధి చేయడం ద్వారా, ఆయన పరిశోధన స్థిరమైన సాంకేతికతలు, రసాయన విశ్లేషణలలో అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది.డాక్టర్ శ్రీనివాస్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్, గణిత శాస్త్ర విభాగాపతి డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం

నర్సాపూర్ రూరల్, మార్చి 17,ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసంచేసిన సంఘటన మండల పరిధి ఎల్లాపూర్‌లో ఆదివారం రాత్రి జరిగింది. గ్రామ చౌరస్తాలో గల అంబేద్కర్ చూపుడు వేలు, కళ్లజోడును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ప్రవిణ్ నర్సాపూర్ ఎస్ఐ లింగంకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

ధనబలంతో దళిత స్పీకర్‌ను అవమానించిన బిఆర్ఎస్ నేతలు

-టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

కొల్చారం, మార్చి 17 ప్రభాతవార్త: అసెంబ్లీలో దళిత స్పీకర్‌ను కండకావరంతో బీఆర్ఎస్‌గుండా నేత అధికారాన్ని అనుభవించి, ధన బలాన్ని అడ్డుపెట్టుకొని ఏక పదజాలంతో అసెంబ్లీ వాళ్ల జాగీరులా భావించి దూషించదాన్ని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తీవ్రంగా ఖండిస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం కొల్చారం మండలం రంగంపేటలో వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ నేతల అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడి, ప్రజాపాలనను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్‌గౌడ్, ఉపాధ్యక్షులు గోవర్ధన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మారెల్లి అనిల్, రంగంపేట గ్రామ అధ్యక్షులు గొండ కృష్ణ, సంగాయిపేట మాజీ సర్పంచ్ బద్యా నాయక్, శ్రీశైలం, నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్, రమేష్, బీసీ సెల్ నాయకులు వెంకట్‌గౌడ్, కొమ్ముల రవీందర్ గౌడ్, బండి సుజాత రమేష్, నాయకులు వురడి విజయ్, గాండ్ల కృష్ణ, గోవర్ధన్ రెడ్డి, జంగిటి నాగరాజు, నెల్లిరాజు, బోయిని లలిత, గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రంగంపేటలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన నేతలు...

కొల్చారం, మార్చి 17 ప్రభాతవార్త: మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో భాగంగా మంజూరైన రూ. 2.50 లక్షల సీసీ రోడ్డు పనులను సోమవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోవర్ధన్, రంగంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ గౌడ్, విజయ్ కుమార్, లలిత, చిలక ప్రభాకర్, నెల్లి రాజు, గోవర్ధన్ రెడ్డి, దుర్గేష్ గౌడ్, శ్రీశైలం, భాగ్య నాయక్ పాల్గొన్నారు.

ఆస్తిపన్నులు చెల్లించని దుకాణాల సీజ్

దుకాణాలను సీజ్ చేస్తున్న మున్సిపల్ కమిషనర్

జహీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: ఆస్తి పన్నులు చెల్లించని పట్టణంలోని దుకాణాలను మున్సిపల్ కమీషనర్ జె ఉమామహేవ్వరరావు ఆధ్వర్యంలో అధికారులు సీజ్ చేశారు. కొన్ని సంవత్సరాలుగా దుకాణాల యజమానులు ఆస్తి పన్నులు చెల్లించకుండా దుకాణాలను నిర్వహిస్తున్నట్లు గుర్తించి సీజ్ చేశామన్నారు. ఆస్తి పన్నులు చెల్లించాలని పలు మార్లు తెలిపిన యజమానులు పన్నులు చెల్లించకపోవడం మూలంగానే దుకాణాలను సీజ్ చేశామన్నారు. ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి తమ వంతు సహకరించాలని దుకాణాల నిర్వాహకులకు కమిషనర్ సూచించారు.

షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం

-కాలిపోయిన సామిల్, కార్పెంటర్ దుకాణం

జహీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: పట్టణంలోని 14వ వార్డు రాచన్నపేటలోని గురు కృప సామిల్ (కట్టెల మిషన్)లో ఆదివారం అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలోసామిల్ ముందు ఉన్న మారుతికార్పెంటర్ దుకాణంలో ఉన్న పల్సర్ ద్విచక్ర వాహనం, పలు మిషన్లు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికుల సమాచారంలో సకాలంలో వచ్చిన అగ్నిమాపక అధికారులు ఫైరన ఇంజన్ సహాయంలోమంటలను ఆర్పి పక్క దుకాణాలకు పాకుండా చేసి పెద్ద ఎత్తున ప్రమాదం చోటుచేసుకోకుండా అడ్డుకున్నారు.

దగ్ధమైన సామిల్, కార్పెంటర్ దుకాణం

ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటే

-ఎఎంసి మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ టౌన్, మార్చి 17 (ప్రభాతవార్త): ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటే అని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చాకలి విజయకు రూ.15వేలు, గురుమూర్తికి రూ.22,500, బాలమణికి రూ.16,500, గొడుగు మోహన్‌కు రూ.12 వేలు, తోట జగదీశ్వర్‌కు రూ.54వేలు, బోయిని కనకయ్యకు రూ.27వేలు, కుమ్మరి మల్లయ్యకు రూ.17వేలు మంజూరైనట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు కుంట కిష్టారెడ్డి, రాములుగౌడ్, రమేష్, ఎర్ర భూపతి, మంద నరేష్, కనకయ్య, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలి : ఎంపిడివో

ములుగు, మార్చి 17 (ప్రభాతవార్త): విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతులుగా రాణించాలని ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి అన్నారు. సోమవారం సింగన్నగూడ ప్రాథమిక పాఠశాలకు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ స్వామిగౌడ్ ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి చేతులమీదుగా టేబుళ్లు, కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డి, సింగన్నగూడ గ్రామ ప్రత్యేకాధికారి రామచంద్రారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహీం, పంచాయతీ కార్యదర్శి సతీష్‌రెడ్డి, క్రాంతికుమారి, భవాని, వాణి, కవిత, బాలమణి, భాస్కర్, చరణ్, నవీన్, బిక్షపతి, హరీష్, నర్సింగరావు, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలి

మెదక్ ఎంపి రఘునందన్‌రావు

మిరుదొడ్డి, మార్చి 17, ప్రభాతవార్త : విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని మెదక్ ఎంపి రఘునందన్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక రామాలయ కళ్యాణ మండపంలో సంకల్ప సేవ ఫౌండేషన్, ఎస్ఆర్‌కె ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మండలస్థాయి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షా కిట్లను అందజేసి మాట్లాడారు. టెన్త్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాసి ఉత్తమఫలితాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్ర ధర్మజాగరణ్ ప్రముఖ అమర లింగన్న, ఎస్ఆర్‌కె ట్రస్ట్ ప్రతినిధి శివరామకృష్ణ, ఈ అబ్యాస్ ప్రతినిధి ఫణిపవన్, ఎంఈవో ప్రవీణ్‌బాబు, ట్రస్మా జిల్లా కోశాదికారి కుంట రాజు, బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, మండల అధ్యక్షులు జిగిరి అమర్. జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరాజు,సంకల్ప్ కో-ఆర్డినేటర్ నరేష్, బిజెపి శ్రేణులు కానుగంటి శ్రీనివాస్, మొగళ్ల మల్లేశం, సల్మట రామచంద్రం, బోయిని చంద్రకుమార్‌తో పాటు పార్టీ శ్రేణులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌తో జాగ్రత్తగా ఉండాలి

సిద్దిపేట అర్బన్, మార్చి 17, ప్రభాతవార్త: ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి పట్ల తగిన జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ సర్జన్, పాఠశాల చైర్మన్ డాక్టర్ బాస్కర్‌రావు, హెచ్ఎం మధుమోహన్‌లు అన్నారు. వికాస్ హై స్కూల్‌లో సోమవారం మహిళా ఉపాధ్యాయులకు,మహిళా సిబ్బందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న నాగరికతలో కెమికల్ ఆహారం తీసుకోవడం ప్లాస్టిక్ వాడకం శృతి మించి పోవడం వలన ఎన్నో అనారోగ్య సమస్యలకు దారితీస్తుందన్నారు. క్యాన్సర్ కూడా ఈ మధ్యకాలంలో అనేక మందిలో బయటికి వస్తుందని ఎప్పటికప్పుడు ప్రాథమిక పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, మహిళా ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, మార్చి 17,ప్రభాతవార్త: మండల పరిధి చందాపూర్ గ్రామానికి చెందిన పడాల నర్సింలు అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అంత్యక్రియలకు రూ.5వేల ఆర్థిక సహాయం పంపగా బిఆర్ఎస్ నాయకులు సోమవారం బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కృష్ణగౌడ్,పెంటయ్య, నర్సింలు, యాదగిరి, ప్రభాకర్, బాలరాజ్ గౌడ్, సిద్దిరాములు, వెంకటరాములు, నరేందర్, రాజులు ఉన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

హవేలీఘనపూర్, మార్చి 17,ప్రభాతవార్త: హవేలీఘనపూర్ మండలం తెలంగాణ మెదక్ జిల్లా మహాత్మజ్యోతిబా పూలే పాఠశాల బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బాలికల పాఠశాల ప్రిన్సిపల్ విజయనిర్మల తెలిపారు. సోమవారం హవేలీ ఘనపూర్‌లో మాట్లాడుతూ మహాత్మజ్యోతిబాపూలే గురుకులపాఠశాలలో 6,7,8,9 తరగతులలో బ్యాక్ లాగ

ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నేతలు

జగదీశ్వర్‌రెడ్డిపై అట్రాసిటి కేసు పెట్టి అరెస్టు చేయాలి

-మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్

జహీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం పట్టణంలోని జాతీయరహదారిపై కాంగ్రెస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గడ్డం ప్రసాద్‌ను దూషించిన మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, జగదీశ్వర్‌రెడ్డిల దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్ మాట్లాడుతూ దళితుడైన శాసన సభాపతిని అగౌరపర్చి రాజ్యాంగ పదవిలో ఉండటం తగదన్నారు. జగదీశ్వర్‌రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదుచేసి వెంటనే అరెస్టు చేసి శాసన సభ సభ్యత్వాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్‌గౌడ్ ఐఎన్‌టియుసిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అస్మా, నాయకులు ఖాజా మియా, గౌస్ బాయి, ఇనాయిత్, జయరాజ్, విష్ణువర్ధన్‌రెడ్డి, జైపాల్ పాల్గొన్నారు.

న్యాల్‌కల్‌లో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

న్యాల్‌కల్‌లో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

న్యాల్‌కల్, మార్చి 17, ప్రభాతవార్త: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వాఖ్యలు చేసిన సూర్యాపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను సోమవారం కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. న్యాల్‌కల్‌లో ప్రధాన రహదారిపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ మడపతి సిద్దిలింగయ్యస్వామి,జహీరాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, నాయకులు భద్రుస్వామి, అడివప్ప, బొల్లి శ్రీనివాస్, జక్కుల సురేష్ పాల్గొన్నారు.

నాలా పూడిక తీతకు రూ. 40 లక్షలు మంజూరు

నాలా పూడిక తీతను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, మార్చి 17, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని కాకతీయనగర్‌కాలనీ రామాలయం రోడ్డులోని వంతెన నాలాలో చెత్తను తొలగించేందుకు(నాలాలో డిసిల్టింగ్)కు రూ. 40 లక్షల మంజూరు కాగా సోమవారం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లింగంపల్లి కనుకుంటా నుంచి సాయి జ్యోతి నగర్ కాలనీ ఉస్కే బావి వరకు గల నాలాలో పూడికతీత పనులు మొదలయ్యాయనీ, పనులు పూర్తయితే కాలనీ వాసులు కష్టాలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ ఏఈ దివ్యజ్యోతి, కాలనీ వాసులు ప్రభాకర్‌రెడ్డి, నరేందర్‌బాబు, ప్రవీణ్‌కుమార్, ప్రతాప్‌రెడ్డి, శ్రీసాయి నగర్ అధ్యక్షులు వీర్‌శెట్టి, గోవర్ధన్‌రెడ్డి, మహాగోళీ, మునీందర్, వెంకట్‌రావు, ఆకుల రవి, గోపాల్, కృష్ణ, అనంతయ్య, నాగరాజు, నాగ సంగప్ప పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత పెద్దగోపులారం జట్టు

క్రికెట్ టోర్నీ విజేత పెద్దగోపులారం జట్టు సభ్యులు

మునిపల్లి, మార్చి 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని చీలపల్లిలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టౌర్నమెంట్‌లో పెద్దగోపులారం జట్టు విజేతగా నిలిచింది. టౌర్నమెంట్‌లో 40 జట్లు తలపడగా ఆఖరి మ్యాచ్‌లో పెద్దగోపులారం, పెదలోడి జట్లు తలపడగా పెద్దగోపులారం జట్టుపెద్దలోడి జట్టుపై విజయం సాధించింది. విజేతగా నిలిచిన జట్టు క్రీడాకారులకు మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి అధ్యక్షులు రాంరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్, నాయకులు రసూల్ పటేల్‌లు టోర్నీ కప్పును అందచేసి ప్రత్యేకంగా అభినందించారు.

తైబజార్ వేలంతో పంచాయతీకి రూ. 5 లక్షల ఆదాయం

పాపన్నపేట, మార్చి 17, ప్రభాతవార్త: మండల కేంద్రంలో తైబజార్ వేలంతో పంచాయతీకి 5లక్షల 29వేల ఆదాయం సమకూరిందని ప్రత్యేక అధికారి సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి నయీం పేర్కొన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో తైబజార్ వేలంపాటను నిర్వహించారు. తాత్కాలిక దుకాణాలు, వాహనాల రుసుము వసూలు చేసుకునేందుకు 5లక్షల 6వేల రూపాయల హెచ్చుపాట పాడి ఆప్రోజ్ కైవశం చేసుకోగా గింజల మార్కెట్ నిర్వహణ కోసం దోమకొండ కిషన్‌రెడ్డి రూ.23 వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గురుమూర్తిగౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యులు గౌస్, మాజీ ఉప సర్పంచ్ కలీం, కిషన్‌రెడ్డి, సంగమేశ్వర్ పాల్గొన్నారు.

తైబజార్ వేలం పాట దృశ్యం

ఎర్రారం చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

జోగిపేట, మార్చి 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఎర్రారంలో గత నెల 14న జరిగిన చోరీ కేసును ఛేదించినట్లు జోగిపేట సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అనిల్‌కుమార్ సోమవారం తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. మండల పరిధిలోని ఎర్రారం గ్రామానికి చెందిన రాపోలు శేషారెడ్డి గత నెల 14న కుటుంబసభ్యులతో కలసి ఇంటికి తాళంవేసి పటాన్‌చెరువులోని బావమరిది ఇంటికివెళ్లారు.మరుసటిరోజు తిరిగి గ్రామానికి రాగా ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి జోగిపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్న నేపథ్యంలో ఆదివారం ఎర్రారం గ్రామానికే చెందిన బాయి కాడి శ్రీశైలం బంగారు ఆభరణాలతో అనుమానాస్పదంగా జోగిపేటలోని అవుసలి దుకాణాల వద్ద సంచ రిస్తుండటాన్ని పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు గమనించి, అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా శేషారెడ్డి ఇంట్లో చోరీకి పాల్పడినట్లు అంగీకరించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగులు ఆడుతూ డబ్బులు సరిపోకపోవటంతో తమ ఇంటి ఎదురుగా ఉన్న శేషారెడ్డి ఇంటికి తాళంవేసి వెళ్లటం గమనించి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. శేషారెడ్డి ఊరు వెళ్లినరోజే అర్ధరాత్రి ప్రహరీగోడ దూకి ఇంటి తాళం గట్టిగాలాగేసి, లోపల గదిలో బీరువా తాళాలు వెతికి, వాటి ద్వారా బీరువా తెరచి అందులోనుంచి లక్షా అరవైవేలరూపాయల నగదుతోపాటు బంగారు ఆభరణాలు దొంగిలించాడని సిఐ అనిల్‌కుమార్ తెలిపారు. వీటిలో మొత్తం 12 తులాల బంగారు ఆభరణాలు, 8తులాల రోల్డ్‌గోల్డ్ వస్తువులను చోరీకి పాల్పడిన బాయికాడి శ్రీశైలం నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. దొంగలించిన లక్షా అరవైవేల నగదును ఆన్‌లైన్‌లో బెట్టింగ్ ఖాయటంతోపాటు తన జల్సాలకు ఖర్చుచేసినట్లు తెలిపారు. ఈ మేరకు అతనిని అరెస్ట్ చేసి సోమవారంనాడు రిమాండుకు తరలించినట్లు సిఐ అనిల్‌కుమార్ తెలిపారు.

చోరీకిపాల్పడినవ్యక్తిని చూపుతున్న సిఐ అనిల్‌కుమార్

తహసీల్దార్ వినయ్‌సాగర్‌కు మెమోరాండం అందచేస్తున్న ఆశావర్కర్లు

ఆశా వర్కర్లకు రూ. 18 వేలు వేతనం అందజేయాలంటూ

సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా

జోగిపేట, మార్చి 17, ప్రభాతవార్త: రాష్ట్రప్రభుత్వం ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు అందోలు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ బడ్జెట్ సమావేశాల్లో ఆశవర్కర్లకు పద్దెనిమిదివేలు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించి కనీసవేతనం, ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. 2024 లో సమ్మె చేసినపుడు గత హెల్త్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఇచ్చిన హామీతో సమ్మె విరమించారని, ఆ హామీలు నెరవేర్చటంలో ఇప్పటివరకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం 18వేలు నిర్ణయించాలని, లేనిపక్షంలో రాబోయేరోజుల్లో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు యశోద, సుజాత, లక్ష్మి, అంజమ్మ, సంతోష, అడివమ్మ, చంద్రకళ, నిర్మల పాల్గొన్నారు.

కుసంగిలో ట్విన్నింగ్ స్కూల్ ...

టేక్మాల్, మార్చి 17 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుసంగి ఆధ్వర్యంలో తెలంగాణ మోడల్ స్కూల్ టేక్మాల్‌లో ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమాన్ని కుసంగి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.అశోక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టేక్మాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, ఎల్లుపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుసంగి పాఠశాల విద్యార్థులు మోడల్ స్కూల్ టేక్మాల్‌లోని ఒకేషనల్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్ తరగతి గదులు మొదలైన వాటిని సందర్శించి తమ సందేహాలను నివృతి చేసుకున్నారు. ఈ సందర్భంగా కుసంగి ప్రధానోపాధ్యాయులు అశోక్ మాట్లాడుతూ ట్విన్నింగ్ స్కూల్ కార్యక్రమం ఇతర పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల అనుభవాలను బోధన అభ్యాసన, విధానాలు తెలుసుకోవడానికి ఒక చక్కని వేదికగా ఉపయోగపడుతుందన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి అవకాశాల ద్వారా అనేక నూతన విషయాలు అనుభవాలు తెలుసుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సాయిలు తమ పాఠశాలలో ప్రభుత్వం కల్పించిన వివిధ సౌకర్యాలను గురించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు వివరించారు.కార్యక్రమంలో కుసంగి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మల్లీశ్వరి, శంకర్, రమేష్, కళ్యాణి, మురళి, నాగేందర్‌రెడ్డి, సిఆర్పి మొగులయ్య, పిటిఐ మల్లేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్త మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

నారాయణఖేడ్, మార్చి 17 ప్రభాతవార్త: వెంకటాపూర్ చౌరస్తాలోగల భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం సంకష్ట చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్త మార్కండేయ చంద్రమౌళీశ్వర స్వామికి గణపతి పూజ, లింగాభిషేకం, మహా హారతి కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పురోహితులు బ్రహ్మశ్రీ గురురాజుశర్మ దంపతులను, పద్మశాలి సంఘం కోశాధికారి చిప్ప అనంతం దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి కుల బాంధవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ భూమి పూజ మొదలు నుండి ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు బ్రహ్మశ్రీ గురురాజు పురోహితుల బృందం నుండి అందించిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. అత్యంత నియమ నిష్ఠలతో బ్రహ్మ సూత్ర లింగాన్ని ఆలయంలో ప్రతిష్టించడంతోపాటు ఆలయాన్ని సుందరంగా నిర్మించడంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ఆ భక్త మార్కండేయుడి కృపాకటాక్షాలు ఎల్లవేళలా భక్తులపై ఉండాలని బ్రహ్మశ్రీ గురురాజు శర్మ అన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చిప్ప అనంతం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహ కమిటీ బాధ్యులు, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల అందజేత

నారాయణఖేడ్, మార్చి 17 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి, విపత్తు సహాయం ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాలకు సంబంధించిన చెక్కులను సోమవారం నారాయణ ఖేడ్‌లో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. నారాయణ ఖేడ్ పట్టణానికి చెందిన నర్వ కిష్టన్న అనారోగ్యంతో మృతిచెందగా ఆయన పార్థివదేహానికి చంద్రశేఖర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబీకులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. నారాయణ ఖేడ్ మండలం రుద్రారం మాజీ సర్పంచి శరణప్ప అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి గ్రామానికి వెళ్లి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

బీరప్పస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

పుల్‌కల్, మార్చి 17, ప్రభాతవార్త: ఉమ్మడి పుల్‌కల్ మండలం కోడూర్ గ్రామంలో కొలువున్న శ్రీబీరప్పస్వామి ఆలయాన్ని బిఆర్ఎస్, బిజెపి నాయకులు సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, బిఆర్ఎస్ నియోజవర్గ నేత పట్లోళ్ల జైపాల్‌రెడ్డి, ట్రైడ్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ మఠం బిక్షపతి, బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ దేశ్‌పాండే, జిల్లా ఉపాధ్యక్షులు ఏ నరసింహారెడ్డి, పోచారం రాములు స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిఆర్ఎస్, బిజెపి నేతలను ఆలయ కమిటీ బాధ్యులు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఆలయంలో బీరప్ప కామరతి కళ్యాణోత్సవం కమనీయంగా కొనసాగింది. ఆలయానికి గొల్ల కుర్మలు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులార వీక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కిష్టారెడ్డి, నరసింహారెడ్డి, బుర్రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల విజయ్‌కుమార్, నాయకులు కనకారెడ్డి,తుంగె ఆనంతి, ఎర్రోళ్ల పోచయ్య, అత్కూరి జయప్ప, చిన్నబాగు మల్లేశం, అత్కూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న బాలయోగి కృష్ణ మహారాజ్

పెద్దశంకరంపేట, మార్చి 17 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని నిజామాబాద్ జిల్లా మల్లారం లింగేశ్వర గుట్ట బాలయోగి కృష్ణ మహారాజ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆరేపల్లిలో నూతనంగా నిర్మించిన శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రవచనాలను అందించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య నందీశ్వర, గంగమ్మ తల్లి, గణపతి, ధ్వజ స్థంభాలను వైభవంగా ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.

నేడు కాళ్లకాల్‌లో ఉచిత వైద్య శిబిరం

మనోహరాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: మనోహరాబాద్ మండలం కాళ్లకాల్‌లో మంగళవారం పాత గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వీఎస్‌టీ ఇండస్ట్రీస్ సహకారంతో రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి, సీతఎవో ప్రొఫెసర్ ఎ.శ్రీరాములు ఆదేశానుసారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా పలురకాల వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య శిబిరం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాస్ రావు, కార్యదర్శి సి. సుభాష్ చంద్రబోస్, కోశాధికారి డీజీ. శ్రీనివాస్‌శర్మ, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పి. దామోదర్ రావు, దేమె యాదగిరి, మద్దెల సత్యనారాయణ, పంచాయతీ కారోబార్ ఎం.శేషుడు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

కొల్చారం, మార్చి 17 ప్రభాతవార్త: కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో సోమవారం అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వరిగుంతం నాగరాజు, ఉపాధ్యక్షులుగా తోష రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా పెద్దుల వెంకటటేశం, కోశాధికారిగా అర్కెల కరుణాకర్, కార్యదర్శులుగా తోష కృష్ణ, తోష జీవన్, సభ్యులకు భాను, చిన్న, నాగరాజు, వెంకటేశం, దేవయ్య తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూనత అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

రైతులకు విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలి

-విద్యుత్ శాఖ ఎడిఇ దుర్గాప్రసాద్

గుమ్మడిదల, మార్చి 17 ప్రభాతవార్త: మండలంలోని కొత్తపల్లి, నాగిరెడ్డి గూడెం గ్రామాల రైతులతో విద్యుత్ శాఖ ఏడీఈ దుర్గాప్రసాద్ ముచ్చటించారు. రైతులతో కలిసి పొలాలవద్ద ఉన్న విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రబీ సీజన్‌లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎదుర్కోవాలల్సిన సమస్యలపై రైతులతో మాట్లాడారు. ట్రాన్స్‌ఫార్మర్‌ల పనితీరు, విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోపాలున్నా విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. సిబ్బంది స్పందించకుంటే మాకు ఒక ఫోన్ కాల్‌చేస్తే విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామని ఆయా గ్రామాల లైన్‌మెన్‌లకు,సిబ్బందికి సూచించారు. వినియోగదారులపట్ల విద్యుత్ సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. కొత్తపల్లి, నాగిరెడ్డి గూడెం రైతులతో మాట్లాడుతూ వినియోగదారులకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి ఏఈ రవీందర్, రైతులు ఆంజనేయులు, శ్రీనివాస్, సాయి రెడ్డి, పాపయ్య, అంజి రెడ్డి విద్యుత్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఏడీఈ దుర్గాప్రసాద్

హత్య కేసులో ముగ్గురి అరెస్ట్

పాపన్నపేట, మార్చి 17, ప్రభాతవార్త: కోర్టుకు ఎక్కి పరువు తీశాడన్న ఆగ్రహంతో స్నేహితుడిని హతమార్చిన ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 10న ఏడుపాయల శివారులో వెలుగు చూసిన హత్యకు సంబంధించి సోమవారం సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ కథనం ప్రకారం... మండలంలోని రాంతీర్థం గ్రామానికి చెందిన వడ్ల నవీన్ సంగారెడ్డిలోని ఓ ప్రైవేటు బ్రివరిస్‌లో పనిచేసుకుంటుండగా తొగర్‌పల్లికి చెందిన వినోద్‌రెడ్డి సంగారెడ్డికిచెందిన బేగరి రాములు, కమ్మరి రాంగాచారి స్నేహితులుగా మారిపోయారు. వడ్ల నవీన్ కొంత కాలంగా స్వగ్రామంలో ఉంటున్నాడు. ఫిబ్రవరి 17న సంగారెడ్డిలో నవీన్ ద్విచక్ర వాహనం కొనుగోలు చేసి 18వ తేదీన స్నేహితులైన బేగరి రాములు, రమణాచారి, వినోద్‌రెడ్డితో కలిసి నవీన్ మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై వస్తున్న తరుణంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేయగా మద్యం సేవించినట్లు గుర్తించి కేసు నమోదు చేసి కోర్టు మెట్లు ఎక్కించారు. వినోద్‌రెడ్డి మూలంగానే కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చిందని మనసులో పెట్టుకున్న నవీన్ ఈ నెల 8న సంగారెడ్డిలో పాత బస్టాండ్ వద్ద మద్యం కొనుగోలు చేసి సేవించి రెండు ద్విచక్ర వాహనాలపై ఏడుపాయలకు చేరుకుని మరోమారు మద్యం కొనుగోలుచేసి మునిపుట్టు వద్ద వినోద్‌రెడ్డిపై కసితో ఉన్న నవీన్ రమణాచారి, రాములులతో కలిసి దాడిచేసి హతమార్చారన్నారు. మృతుడి సోదరుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా స్నేహితుడిని చంపిన ముగ్గురిని ఆదివారం రాత్రికి అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. హత్య కేసును చేధించిన పోలీసులకు మెదక్ ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి, డిఎస్‌పి ప్రసన్న కుమార్‌లు అభినందించారు.

కేసు వివరాలు తెలుపుతున్న సిఐ రాజశేఖర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎంఈఓ భీంసింగ్

ఒత్తిడిని జయిస్తే ఉత్తమ ఫలితాలు తథ్యం : ఎంఇవో

మునిపల్లి, మార్చి 17, ప్రభాతవార్త: ఒత్తిడిని జయిస్తే ఉత్తమ ఫలితాలు సాధించడం తథ్యమని మండల విద్యాధికారి భీంసింగ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ఎంఈఓ పాల్గొని మాట్లాడుతూ, క్రమశిక్షణతో విద్యనుఅందుకుని ఒత్తిడికి గురికాకుండా 10వ తరగతి వార్షిక పరీక్షలు రాయాలని సూచించారు. పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ సాబేర్ అలీ,ఏఏపిసి చైర్మన్ స్వర్ణలత, మాజీ సర్పంచ్ శంకర్,సంగ్రామ్, శ్రీకాంత్‌రెడ్డి, మాణయ్య, ఉపాధ్యాయులు చెంధీశ్వర్, గీతామాలిని, అనురాధ, వెంకటలక్ష్మి, రామకృష్ణ, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

చౌటకూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చౌటకూరులో ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

చౌటకూరు, మార్చి 17, ప్రభాతవార్త: మండల కేంద్రంలో 2005-06 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో విద్యను అందుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. 19 ఏళ్ల తరువాత ఒకచోట కలుసుకున్న స్నేహితులు కుశల ప్రశ్నలు వేసుకుంటూ నాటి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ కులాసాగ రోజును గడిపారు. నాడు విద్యాబుద్ధలు నేర్పించిన ఉపాధ్యాయులు జై కుమార్, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, రాజమౌళి, దిగంబర్, పద్మలత, బీంశంకర్, సర్పరాజ్ అలీ, ఆకుల రవికుమార్‌లను కార్యమ్రానికి ఆహ్వానించి పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వచనాలు అందుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించి సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రశాంత్‌రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్, స్వప్న, శివకుమార్, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

నాగుపల్లి జాతర మహోత్సవాల్లో ఆదర్శ్‌రెడ్డి